# సమస్య

మాచిరాజు కామేశ్వరరావు

సారధికి కాళ్ళకింద భూమి బద్దలవుతూన్నట్లుగా వుంది.

చుట్టూ పరిసరాలు గిరగిర తిరుగుతున్నాయి.

ఇది కలా, నిజమా? అతను నమ్మలేకపోతున్నాడు.

నమ్మక తప్పదు!

తను అగ్నిసాక్షిగా ఏడాది క్రితం తనదాన్నిగా చేసుకున్న కమల స్వయంగా అంటోంది.

ఇప్పుడు తనేం చేయాలి?

సారధికి పిచ్చిపట్టినట్లుగా వుంది.

అతను వచ్చిన సంగతి ఎరగని కమల గలగల మాట్లాడేస్తోంది.

ఫాన్‌కిందకి కుర్చీ జరుపుకుంటూన్న 'అతడిని' చూశాడు సారధి.

వయసు నలభై పైనే వున్నా పచ్చగా, దబ్బపండులా వున్న నిలువెత్తు ఆకర్షణీయమయిన విగ్రహం.

సారధికి మరో క్షణం అక్కడ వుంటే తల బద్దలయిపోతుందనిపించింది.

విడిచిన చెప్పుల్ని చిన్నగా తొడుక్కుని నిశ్శబ్దంగా బయటికి వచ్చేశాడు.

బయట హడావిడిగా కదులుతూన్న జనం—రొద, గందరగోళం!

క్షణంపాటు కదిలే జనం, ప్రకృతి అంతా స్తంభించిపోయినట్లుగా తోచింది సారధికి.

అరగంట క్రితం సినిమా టికెట్లు తెప్పించి, ఆఫీసునుంచి ఉత్సాహంగా రోజుకన్నా ముందే బయలుదేరి, దారిలో భార్యకోసం సన్నజాజుల దండ పొట్లం కట్టించుకుని తీయని ఊహలతో ఇల్లు చేరిన సారధి భార్య మాటలు విని కృంగిపోయాడు.

చేతిలో అతి అపురూపంగా తడి తామరాకులో చుటుబడి వున్న సన్నజాజుల దండ మెలికలు చుట్టుకున్న మిన్నాగులా తోచింది ఆ క్షణంలో!

గబుక్కున్న దాన్ని పక్కనే పారుతూన్న మురిక్కాలవలోకి గిరవాటు వేశాడు.

ఇప్పుడు ఏం చేయాలి?

ఎక్కడికి వెళ్ళాలి?

ఏం చేయాలో, ఎలా భరించాలో తోచని ఈ నిజాన్ని ఎవరిముందు కక్కాలి? ఎలా ఉపశమనం పొందాలి?

ఇప్పుడు తన కర్తవ్యం ఏమిటి?

సారధికి ఏమీ పాలుపోవడం లేదు. అడుగులు ఏ వైపుకు పడుతున్నాయో కూడా అతనికి తెలియదు.

"చావాలనుకుంటే గోదారి వుంది—మా లారీ కిందపడి మా ప్రాణాలుకూడా తీయడం ఎందుకు?" కీచుమంటూ దాదాపు రోడ్డుమధ్యలో వున్న అతడిని అనుకుంటున్నట్లుగా ఆగిన లారీలోనుంచి తల బైటకుపెట్టి డ్రైవరు చీవాట్లుపెట్టాడు.

సారధికి అది అవమానంగా తోచలేదు. అతడి హృదయం, మెదడు మొద్దుబారిపోయాయి.

**ఆలోచిస్తూనే స్టౌమీద మరుగుతూన్న పాలు స్టీలుగ్లాసు నిండా పోసింది. రెండు చెంచాల హార్లిక్స్ పాలల్లో వేసి, ఒంటింటి లైటార్పి, చెంచాతో హార్లిక్స్ కలుపుతూ వచ్చింది. కళ్ళు మూసుకుని కూర్చున్నాడు సారధి!**

అసలేమీ జరగనట్లుగా రోడ్డుపక్కకి వెళ్ళిపోయాడు.

రామకృష్ణా హాలుముందు జనం క్రిక్కిరిసి ఉన్నారు. ఆ సినిమాకే తను టికెట్లు తెప్పించాడు.

పై జేబులో పసుపుపచ్చ టికెట్లు కనిపిస్తున్నాయి—పైకి తీశాడు.

కసిగా ముక్కలుముక్కలు చేయాలనుకున్నాడు.

"ధర్మం బాబూ!" చప్పుముక్కుతో, చీము కారుతూన్న వేళ్ళులేని చేతికి తగిలించుకున్న డబ్బాను ఆశగా సారధిముందు చాపాడు ముసలి బిచ్చగాడు.

సారధికి ఏం చేస్తున్నాడో తెలియదు. చిల్లర డబ్బులకి బదులు ఆ రెండు టికెట్లూ వాడి డబ్బాలో వేసి ముందుకు కదిలాడు.

దారికి రెండువైపులా పూరిగుడిసెలు, గుడిసెల ముందు దుర్గంధం వెదజల్లే కాలవలు—ఈగలు, దోమలు, పందులు, గజ్జికుక్కలు!

వాటితో సహవాసం చేస్తూ మనుషులు.

అయితే వాళ్ళు నవ్వుతున్నారు. ఆడుకుంటున్నారు—పాడుకుంటున్నారు.

వాళ్ళకు ఏ చీకూ చింతా లేదు.

ఏ సమస్యలూ లేవు. ఉన్నా పట్టించుకోని అదృష్టజీవులు!

సారధి అడుగుల వేగం హెచ్చించాడు.

'బొయ్‌బొయ్'మంటూ వచ్చే పోయే బస్సులు. బస్సుస్టాండు దగ్గర అతడి అడుగులు ఆగిపోయాయి.

నిడదవోలు బస్సు రోడ్డెక్కుతోంది.

సారధికి అక్క భానుమతి గుర్తుకువచ్చింది. ఈ క్షణంలో తనకి శాంతి దొరికేది భానక్క దగ్గిరే! చెయ్యి వూపి, బస్సు స్లో కాగానే ఎక్కేశాడు.

బస్సులో జనం కిటకిటలాడుతున్నారు.

సినిమా కబుర్లలో బస్సు గోలగోలగా వుంది, సారధికి చికాగ్గా వుంది.


ఈ జనానికి బాధలే లేవా? సమస్యలేలేవా? అంత హాయిగా నవ్వుతూ బాధ్యతలు, బరువులు, బాధలు లేకుండా ఎలా బతికేస్తున్నారు?

గంట క్రితం వరకు తనకి ఏ రకమైన బాధలు లేవన్న సంగతి సారధి మర్చిపోయాడు.

నెత్తిన పెద్దబండరాయి మోస్తున్నట్లుగా బాధ.

కమల- పెద్దగా చదువుకోకపోయినా. అందంగా, అణుకువుగా వుందని కట్నం పుచ్చుకోకుండా తను పెళ్ళికి ఒప్పుకున్నాడు.

ఎంత అన్యాయం జరిగిపోయింది తనకి!




కమలని ఏంచేస్తే తన కసి తీరుతుంది?
“ఇటువంటి క్షోభ ఏ మగవాడికి కలిగించకు

భగవాన్!” మూగగా రోదించింది సారధిమనసు.
నిడదవోలు చేరేసరికి ఇంకా ఏడుకాలేదు. ఆ

సరికే చీకటిపడింది.
సారధి రిక్షా కట్టించుకుని అక్కగారిల్లు చేరే

సరికి ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

నాలుగుసార్లు తలుపుబాదాక "వచ్చె వచ్చె" అంటూ భోజనం చేస్తున్న చేతితోనే వచ్చి ఎడం చేత్తో తలుపు తెరిచింది భానుమతి.

తమ్ముడిని చూడగానే మొహం ఇంత చేసుకుని, "కబురు లేదిరా?" అని అడిగింది.

"తీసుకు రాలేదు!" అని ముక్తసరిగా అని లోపలికి వచ్చాడు సారధి.

తలుపు గడియపెడుతూ, "మీ బావగారికి ఆఫీసులో ఏదో పార్టీ వుందట- వాసూ, కిరణ్ కాలేజీలో ఏదో ప్రోగ్రామ్ వుందని వెళ్ళారు. ఎప్పుడు వస్తారో తెలియదు. మధ్యాన్నం టిఫిన్ ఏమీ చేసుకోలేదు. పెందరాళే భోజనం చేయవచ్చని!" వీడు అవకముందే భోజనం ఏమిటే అని అడగకుండాముందే అంతా చెప్పుకు వచ్చింది భాను.

"కాళ్ళు కడుక్కో- నీకూ వడ్డించేస్తాను!" అంది ఎంగిలిచెయ్యి కడుక్కుని వంటింట్లో తన కంచానికెదురుగా సారధికి కంచంపెడుతూ.

"నాకు ఆకలిగా లేదు- నువ్వు తినేయి" అన్నాడు సారధి వంటింటి గుమ్మం దగ్గిర ఉన్న కుర్చీలో కూలబడి కణతలు నొక్కుకుంటూ.

భాను విచిత్రంగా తమ్ముడి మొహంలోకి చూసింది.

"నేను ఏ వేళకు వచ్చినా నీ వంటతిని వెళ్ళమంటుందే అక్కా! భోజనం చేస్తావా, బియ్యం పోయనా అని నిన్ను అడగక్కరలేదు" అని నవ్వుతూ అనే తమ్ముడేనా వీడు?

"అదేమిట్రా అలా వున్నావు? ఒంట్లోగానీ బాగోలేదా?" తమ్ముడి నుదుటన చేయి వేసి చూసింది.

విసుగ్గా ఆ చేతిని తోసేస్తూ, "బాగానేవుందే? వెధవ బాదర్బందీ పెట్టుకోక ముందు నువ్వు భోజనం చెయ్యి!" అరచినట్టుగా అన్నాడు సారధి.

భాను బెంబేలు పడిపోయి, గబగబ రెండు ముద్దలు మింగి, ఎంగిలి కంచం ఎత్తేసింది!

తమ్ముడిని గురించిన ఆలోచనలు!

ఆలోచిస్తూనే స్టౌమీద మరుగుతున్న పాలు స్టీలుగ్లాసునిండా పోసింది. రెండు చెంచాల హార్లిక్స్ పాలల్లోవేసి, ఒంటింటి లైటార్పి, చెంచాతో హార్లిక్స్ కలుపుతూ వచ్చింది.

కుర్చీలో కాళ్ళు రెండూ ముందుకుచాపి, మెడ పక్కకువాల్చి కళ్ళుమూసుకుని కూర్చుని ఉన్నాడు సారధి!

జుట్టు చిందరవందరగా వుంది.

మొహం జిడ్డుగా, అలసటగా వుంది.

ఎప్పుడు టిప్‌టాప్‌గా చెరగని క్రాఫ్‌తో, మిస మిసలాడే బుగ్గలతో వుండేవాడు ఇలా తయారయ్యాడేమిటి?

వీడి మూడ్ పూర్తిగా చెడిపోయింది ఈరోజు. ఎందుకో తనలో తాను విపరీతంగా బాధపడి పోతున్నాడు మొగుడూ పెళ్ళాల మధ్య మాటా మాటాగానీ వచ్చిందేమో!

నిస్సహాయంగా వ్రేలాడిపోయివున్న తమ్ముడి మీద మాతృమమత పొంగిపొరిలింది భానులో! వీడికి నాలుగేళ్ళు ఉండగా అమ్మపోయింది. ఆ రోజు నుంచీ తను వాడికి అక్కకాదు, అమ్మ!

చీరకొంగుతో చమటకి తడిసివున్న తమ్ముడి మొహాన్ని ప్రేమగా తుడిచింది భాను.

సారధి కళ్ళు తెరిచి చూశాడు.

తన కుర్చీ దగ్గిర మోకాళ్ళ మీద కూర్చుని పమిటతో మొహం తుడుస్తున్న అక్కలో దేవత కనిపించింది.

ఎంతో సేద దీరినట్టుగా వుంది.

"వెట్టి వెధవా, ఎలా వాడిపోయావో! కాస్త హార్లిక్స్ అయినా తాగు" గ్లాసు సారధి నోటికి అందించింది భాను.

సారధి ఆమె మొహంలోకి చూస్తూ క్షణంలో గ్లాసు ఖాళీ చేశాడు.

"మరికాస్త తేనా?"

వద్దన్నట్టుగా తల ఆడించాడు సారధి.

ఎంగిలిగ్లాసు వంటింట్లో పెట్టి వచ్చింది భాను.

"ఈ గదిలో ఉడక-మధ్య గదిలో ఫాన్ వేసుకుని కూర్చుందాం పద! మధ్యగదిలో ఫాన్ వేసి మంచంమీద దుప్పటి దులిపింది భాను.

సారధి మంచంమీద బాసింపట్టు వేసుకుని కూర్చుని ఒళ్ళో దిండుని వుంచుకున్నాడు.

భాను రేడియో మీద వున్న వక్కపొడి డబ్బాలోంచి రెండుపలుకులు తీసుకుని నోట్లో వేసుకుని, "ఇప్పుడు తీరిగ్గా, శాంతంగా చెప్పు! అలా ఉన్నావేం? అనుకోకుండా ఇలా వచ్చావేం?" సారధి పక్కనే కూర్చుంటూ ఆప్యాయంగా సారధి భుజంమీద చేయివేస్తూ అంది.



### దబ్బుకోసం


"మీ అమ్మాయి రచయిత్రి అని విన్నాను. డబ్బుకోసం రాస్తుందా?" అడిగాడు పరంధామయ్యని, సుధాకర్.

"అవును, ప్రతిలెటర్‌లో రాస్తుంది..." అన్నాడు పరంధామయ్య.

—టి పుల్‌వియస్పన్ (రరి ఎ.పి.ఓ.)

అయిపోయింది

—సాయిక్రిష్ణప్రసాద్





**వుంటుంది**

"ఆవు ఎలా వుంటుంది?" అడిగాడు గిరి, హరిని.

"తెల్లగా వుంటుంది" చెప్పాడు హరి.

"నీ మొహం వలుపు వేసి కడితే వుంటుంది" చెప్పాడు గిరి.

—ఎ. రజనీశకుంతల (విశాఖపట్నం)

సారథికి ఎలా ప్రారంభించాలో తోచడం లేదు. అయితే మనసులో ఉన్నదంతా అక్కకి చెప్పేస్తేకానీ తన వ్యధ తీరదు. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో, అసలు తను ఏం చేయాలో తనకి ఏమీ తెలియడం లేదు. అంతా అగమ్యగోచరంగా వుంది. ఎవరో తనకి దారి చూపించాలి. ఆపని అక్క చేయాలి.

"నాకో పెద్దసమస్య ఎదురయింది అక్కా!" చెప్పాల్సిన దానికి నాందిగా అన్నాడు సారథి.

'పెద్ద' అన్నమాటను బేలగా పలుకుతూన్న సారథిని చూస్తే తల్లిపోయినప్పుడు అందరూ ఏడుస్తూంటే దిక్కుతోచక బిక్కమొహం వేసుకుని చూస్తున్న సారథి గుర్తుకు వచ్చాడు భానుకి.

ఆమె సారథి భుజంమీద చేయి తీయకుండా "ఏమిటో అది చెప్పు" అన్నది.

సారథి క్షణం మౌనం వహించాడు.

భాను తన మనసులో ఉన్న అనుమానం బయట పెట్టేసింది. "నువ్వూ కమల పోట్లాడుకున్నారా?"

తన కళ్ళలోకే గుచ్చి చూస్తున్న అక్కనుంచి చూపు తిప్పుకున్నాడు సారథి. "ఛ ఛ అదేం లేదు".

ఆఫీస్ గొడవలా?"

"అదీకాదు. అయినా ఆఫీస్ గొడవలు నీకు చెప్పుకుంటానేమిటి?"

"మరి నాకు చెప్పుకోవాలనుకుంటున్న ఆ సమస్య ఏమిటి?"

"కమలే నా సమస్య"

భాను విడ్డూరంగా తమ్ముడి మొహంలోకి చూసింది.

"నీభార్య నీకొక సమస్యా? నమ్మమంటావా?"

"అవును—నాకు నమ్మబుద్ధి కావడం లేదు. అయితే స్వయంగా కమల నోటివెంటే ఆమాటలు విన్నాను. అందుకే ఏం చేయాలో తోచక నీ దగ్గరకు పరిగెత్తుకు వచ్చాను. ఈ సమస్యలో నా తల పగిలిపోయేలా వుంది. రెండు చేతులలోనూ తల పట్టుకున్నాడు సారథి.

భానుకి ఏమీ పాలుపోలేదు.

తమ్ముడు ఎందుకో తెగబాధ పడిపోతున్నాడు. వాడంతట వాడే తన మనసులోని బాధని బయట పెట్టాలి.

ఆమె నిశ్శబ్దంగా అతని వెన్నురాస్తూ కూర్చున్నది.

"నేను కమలని పెళ్ళి చేసుకుని చాలా పెద్ద పొరబాటు చేశాను అక్కా!" చిన్నప్పుడు దొంగతనంగా పంచదార బొక్కి చొక్కా పట్టుకుంటే తప్పు ఒప్పుకుంటున్న తమ్ముడు సారథి మెదిలాడు ఆమె కళ్ళముందు.

భాను మౌనంగా వింటోంది.

"నీకు తెలుసా అక్కా- కమల...కమల... నాకన్నా నాలుగేళ్ళు" ఇక మాట్లాడటానికి ఏమీ లేదన్నట్లుగా ఆగిపోయాడు సారథి.

భాను తృళ్ళిపడింది.

"నిజమా, నీకెలా తెలుసు?" నమ్మలేనట్లుగా అడిగింది!

సారథి అసలు బాధ కక్కేశాక, కొంచెం స్థిమిత పడ్డాడు.

"కమలని ముందు చెప్పకుండా సినిమాకి తీసికెళ్ళి సంతోషపెడ్దాం అని టిక్కెట్లు తెప్పించి రోజూ కన్నా ముందు ఇంటికి వచ్చాను. కమల ఎవరితోనో మాట్లాడుతోంది. నేను చెప్పులువిడుస్తూ కమల మాటలు స్పష్టంగా విన్నాను. "మిమ్మల్ని మా ఇంట్లో ఎవ్వరం కూడా మర్చిపోలేం మాష్టారూ! గోదావరి వరదలప్పుడు ఇంటిల్లిపాది మీ ఇంట్లోనే గా వచ్చి ఉన్నాం! అప్పుడు నాకు నాలుగేళ్ళే అయినా మా ఇల్లు కూలడం, వరదనీరు రోడ్లమీదకి వచ్చేయడం అన్నీ నాకుగుర్తే! అంటోంది...నువ్వు చెప్పావు! అమ్మ నన్ను కడుపుతో ఉన్నప్పుడే గోదావరి వరదలు వచ్చాయని. అమ్మ రాజమండ్రీనుంచి ఆ వరదల్లో నిడదవోలు చేరడానికి అష్టకష్టాలు పడిందని! అంటే కమల నాకన్నా నాలుగైదేళ్ళ పెద్దది. ఆ ఊహే నాకు కంపరంగాఉంది. ఇక కమలతో కాపురం చేయగలనా అనిపిస్తోంది! నాకేమీ పాలుపోవడంలేదు. నన్నేంచేయమంటారో చెప్పు!" అక్క రెండు చేతులూ పట్టుకున్నాడు సారథి.

భాను జాలిగా తమ్ముడి తలని మిరింది.

"ఇన్నాళ్ళూ నాకూ నాన్నకు తప్ప మరెవరికీ తెలియని నిజాన్ని నీకు చెప్పనా?" అడిగింది.

సారథి మొహంలో ఏ భావంలేదు. అతనికి తన సమస్యకి పరిష్కారం కావాలి! మరేనిజాలు తెలుసుకోవాలన్న ఆసక్తి ఆక్షణంలో అతనిలో లేదు.

ముగిసు —ఎవివిఎమ్



"మీ బావకన్నా నేను రెండేళ్ళు పెద్దదాన్ని!" నిశ్చలంగా అంది భాను.

అదిరిపడి తలఎత్తాడు సారధి.

"ఆశ్చర్యపడకు! పెళ్ళికిముందే నాకీసంగతి తెలుసు!"

"మరి...మరి నువ్వి పెళ్ళికి ఎలా ఒప్పుకున్నావక్కా?"

"పరిస్థితులు! అవి నానోరు నొక్కేశాయి. నాలుగేళ్ళు వయసులో వెనక్కివెళ్ళి మీ బావగారి చేత తాళి కట్టించుకున్నాను!"

"ఇలా ఎందుకు జరిగింది? నువ్వు అభ్యంతరం ఎందుకు చెప్పలేకపోయావు?" తాత్కాలికంగా తన సమస్యను మర్చిపోయి గతాన్ని తెలుసుకోవాలనుకున్నాడు సారధి.

"నువ్వు చిన్నపిల్లాడివి. నీకు సరిగాతెలియదు. నాన్న నాకు పది సంబంధాలుపైనే చూశాడు. ఒక్కటీ కుదరలేదు. నాకు అందంలేకకాదు, నాన్న కట్నం ఇచ్చుకోలేకకాదు! ఎందుకో తెలుసా?" తమ్ముడినుంచి జవాబు ఆశించకుండానే ప్రశ్న వేసింది భాను.

సారధి వింటున్నాడు.

"నాకు అమ్మలేదని! నిజం! తల్లిలేకపోతే పిల్ల పురుళ్ళూ పుణ్యాలు ఎవరు పోస్తారని అందరూ వెనక్కితగ్గారు. నాన్న కుమిలిపోయేవాడు. నేను అమ్మను తల్చుకుని ఏడ్చేదాన్ని. మనని వదిలిపోయినందుకు కోపంతో తిట్టేదాన్ని!

నాన్న ఆరోగ్యం బావుండేదికాదు. అందరూ నా పెళ్ళి వంకన, "తల్లో, సవతితల్లో ఎవరో లేకపోతే పిల్ల పెళ్ళికాదు–నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకో!" అంటూ నాన్నకు నూరిపోసేవారు.

నాన్న రోగిష్టి–ఆయన మరో ఆడపిల్లగొంతు కోయడం, నాకోసం-అక్రమంగా తోచింది నాకు! ఆయన పెళ్ళిచేసుకోడానికి ససేమిరా వీలులేదని పోట్లాడేదాన్ని నేను. నీకు అన్యాయం జరుగుతుందేమో అన్న భయంకూడా నన్ను నాన్న పెళ్ళికి అడ్డుపడేలా చేసింది.

ఇటువంటి పరిస్థితుల్లో మీ బావగారు తల్లిలేని పిల్ల అని జాలిపడి నన్ను పెళ్ళిచేసుకుంటానన్నారు ఇటువంటి మనుషులుకూడా ఈ లోకంలో ఉన్నారని ఎంతో సంతోషపడ్డాను. అయితే ఆయన నాకన్నా రెండు సంవత్సరాలు చిన్న అని తెలిసింది కొంచెంసేపు వెనక్కితగ్గినా, ఆయన వ్యక్తిత్వం, ఆదర్శాలవల్ల ఆయన నా కళ్ళకి మహోన్నతమైన వ్యక్తిగా కనిపించారు. అందుకే ఈ పెళ్ళి చేసుకున్నాను.

ఇప్పుడు మాకు ఏంలోటు చెప్పు! ప్రేమ అభిమానం, ఆప్యాయత అనేవే భార్యభర్తలను కట్టిపడేసే శక్తులు వాటికి వయసుతో పనిలేదు, అరవైఏళ్ళ ముసలి పదహారేళ్ళ పడుచును చేసుకోవడం తప్పుకాదు! భార్య భర్తకన్నా మూడు నాలుగేళ్ళు పెద్దదయితే ప్రపంచం మునిగిపోయినట్లుగా చూస్తారు.

విన్నసంగతి మర్చిపో! పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకోకు! ఇద్దరూ ఇదివరకటిలా హాయిగా ఉండొచ్చు. కమలతో ఈ విషయం నీకు తెలిసినట్లుగా పొరబాటునకూడా అనకు. ఆమెను అపరాధభావం పీడిస్తుంది. కాబట్టి నిన్ను నీవు సర్దుకుని ఇదివరకటిలా కమలను ప్రేమించు. ప్రేమతో ఎంతటి అపరాధాన్నయినా దాటిరావచ్చు జీవితంలో!" అర్జునుడికి కృష్ణుడు చేసిన గీతోపదేశంలా వుంది భాను ఉపన్యాసం.

సారధి సర్దుకున్నాడు. ఎలా జరిగిందో ఎందుకు జరిగిందో జరిగింది జరిగిపోయింది. ఇప్పుడు తనూ కమలా భార్యాభర్తలు జీవితాన్ని అందంగా ఆనందంగా గడుపుకోవడం తమ చేతుల్లోఉంది. కమలకి తనంటే పిచ్చిప్రేమ. అందులో సందేహంలేదు. గతాన్ని మరచి గడపబోయే జీవితాన్ని ఆనందమయం చేసుకోవడంలోనే గొప్పదనంవుంది.

సారధి ఏదో గుర్తుకువచ్చిన వాడిలా టైమ్ చూసుకుని హఠాత్తుగా లేచి నిలబడ్డాడు.

"అదేంరా లేచావు?" ఆశ్చర్యపోయింది భాను.

"పావుగంటలో రాజమండ్రికి కోణార్క్ వుంది వెళతాను. కమల నా కోసం చూస్తూవుంటుంది." గబగబ వీధిగదిలోకివచ్చి చెప్పులు వేసుకున్నాడు.

భాను తమ్ముడిని ఆపదల్చుకోలేదు. "ఈ ఆదివారం ఇద్దరూ కలసి రండి" గుమ్మం దగ్గర నిలబడి, వెళ్ళిపోతున్న తమ్ముడికి వినిపించేలా గట్టిగా చెప్పింది.

తమ్ముడు తొందరగా స్టేషన్ వెళ్ళాలని అడ్డదారిన గబగబ వెళుతున్నాడు.

తృప్తిగా తలుపు మూసుకోబోతున్న భాను భర్త వస్తూండటం చూసి ఆగింది.

"అదేమిటోయ్! మీ తమ్ముడు దొంకదారిన హడావిడిగా వెళ్ళిపోతున్నాడు" అని ఆశ్చర్యంగా అడుగుతూ లోపలికి వచ్చాడు సత్యనారాయణ.

"వాడు వెళ్ళవలసిన చోటకే వెళుతున్నాడులెండి! ఈ వేళ నేనో చిన్న అబద్ధం ఆడి మా వాడి సమస్యను తీర్చాను తెల్సా!" అన్నది భాను గొప్పగా!

"సమస్యలు తీర్చే అబద్ధాలవల్ల ప్రమాదం లేదు. ఎటొచ్చీ సమస్యలు సృష్టించే అబద్ధాల వల్లే గొడవంతానూ! ఆ కధ తీరిగ్గా వింటాను కానీ ముందు డాబామీద పరుపు వేయి–ఛుక్తాయాసం తీరాలంటే నడుం వాల్చాలి!" అన్నాడు సత్యనారాయణ కుర్చీలో కూర్చుని బూట్లు విప్పుకుంటూ.

❋



## విచారసూచకం

"ఏమిటోయ్! దోసెను నల్లగా మాడ్చారు" రామారావు సర్వర్‌ను దబాయించాడు.

"నిన్న మా మేనేజరు చనిపోయారండీ! అందుకని విచార సూచకంగా అన్నీ నల్లగానే ఉంటాయి!" అంటూ జారుకున్నాడు సర్వరు.

-గురు (హైద్రాబాద్)

ప్లేస్?

-బిందు

